క్లుప్తంగా

రోడ్లపై జంతువుల వ్యర్థాలు

పలమనేరు: మున్సిపాలిటీలోని టీఎస్ అగ్రహారం రోడ్డులో కొందరు వధించిన జంతువుల వ్యర్థాలను పడేస్తున్నారని ఆమార్గంలో ప్రయాణించే వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇక్కడ దుర్వాసన వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేడు జాబ్‌మేళా

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 3న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐసీఐసీ బ్యాంకు, ఎన్ఐటీ, సుగుణ ఫౌల్ట్రీ, డిక్సన్, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీల్లో ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. టెన్త్ నుంచి డిగ్రీ పాస్/ఫెయిల్ అయి 18 నుంచి 35 ఏళ్లలోపు వారు పాల్గొనవచ్చని, ఇతర వివరాల కోసం 8465830771 (సిసింద్రి) నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు



పలమనేరు: నియోజకవర్గంలోని పెద్దపంజాణి మండలం రాయలపేట సమీపంలోని ఓ పురాతన ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధులకోసం ఆలయంలో తవ్వకాలు చేసినట్టు సోమవారం గ్రామస్తులు గుర్తించారు. ఇక్కడి ఆలయంలో బంగారు ఉందని కొందరు కేరళ నుంచి తాంత్రికులను పిలిపించి ఈ తవ్వకాలను చేసినట్టు అక్కడి ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

నియామకం


నరేష్

పలమనేరు: పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో పనిచేస్తున్న ఎం నరేష్‌ను రాష్ట్ర అగ్నిమాపకశాఖ ఉద్యోగుల సంఘ సంయక్త కార్యదర్శిగా ఎంపికయ్యారు. రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు గుంటూరులో నిర్వహించారు. ఆయన భారీ మెజారిటీ గెలుపొందారని ఇక్కడి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఆర్‌పీలపై ఫిర్యాదు

పలమనేరు: మున్సిపాలిటీలోని మెప్మాలో కొందరు ఆర్‌పీలు సంఘ సభ్యురాళ్లకు తెలియకుండా తమ పేరిట బ్యాంకుల్లో రుణాలను పొందారని, వారిపై విచారణ చేసి న్యాయం చేయాలని బాధితురాలు సరస్వతి సోమవారం మెప్మా పీడీ రాధమ్మను జిల్లా కేంద్రంలో కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేస్తామని పీడీ తెలిపారు.

శ్రీకృష్ణుని ఊరేగింపు


ప్రత్యేక పూజలు చేస్తున్న సమితి సభ్యులు

వి.కోట: మండలంలోని రామాపురంలో 9 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సోమవారం శ్రీకృష్ణుని విగ్రహ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. నృత్యాలు, కోలాటాలు, వందలాదిమంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా ఇది కొనసాగింది. కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఎంపీపీ యువరాజు, ప్రబోధ సేవాసమితి అధ్యక్షుడు అశోక్‌బాబు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

4న నూతన కమిషనర్ రాక

పుంగనూరు: నూతన మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి ఈనెల 4న బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక్కడ పని చేస్తున్న కమిషనర్ నరసింహప్రసాద్‌ను చిత్తూరు కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించారు. ఆయన స్థానంలో ధర్మవరం కమిషనర్‌గా ఉన్న మధుసూదన్ రెడ్డిని ఇక్కడికి బదిలీ చేశారు.

మున్సిపల్ మేనేజర్‌గా విజయభారతి

పుంగనూరు: పుంగనూరు మున్సిపాలిటీ మేనేజర్‌గా విజయభారతిని నియమిస్తూ డీఎంఏ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న రసూల్‌ఖాన్ ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో జమ్మలమడుగు నుంచి విజయభారతిని నియమించారు. అలాగే రెవెన్యూ ఆఫీసర్ సతీష్‌కమలాకర్‌ను గుత్తి మున్సిపాలిటీకి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటసుబ్బయ్యను మదనపల్లెకు బదిలీ చేశారు. మరికొందరు ఉద్యోగుల బదిలీలు రెండు మూడురోజుల్లో జరగనున్నాయి.

రక్తదాన శిబిరానికి స్పందన



పుంగనూరు: పట్టణంలోని ఉద్యోగుల సంఘం, పవన్‌కళ్యాణ్ అభిమానుల సంఘం సంయుక్తంగా నిర్వహించిన మెగావైద్య శిబిరానికి సోమవారం స్పందన లభించింది. శిబిరంలో పలువురు యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, పట్టణ ఉద్యోగ సంఘ నాయకులు నాగేనాయక్, మధుబాల, అక్బర్‌ఆలీ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె: అన్నదానం చేస్తున్న బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి



పుంగనూరు: రాజన్న విగ్రహానికి నివాళులర్పించిన భాస్కర్‌రెడ్డి, నాగరాజారెడ్డి తదితరులు, రామకుప్పంలో..





వైఎస్సార్.. మనసా స్మరామి..

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి పురస్కరించుకుని పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల వ్యాప్తంగా ఘన నివాళులు అర్పించారు. అన్నదానాలు చేశారు. రైతాంగానికి ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ, 104, 108, ముస్లింలకు రిజర్వేషన్, జలయజ్ఞం..ఇత్యాది పథకాలతో ప్రజల గుండెల్లో వైఎస్ చిరస్మరణీయులని పలువురు నాయకులు ఆయన సేవలను కీర్తించారు. ఇక, కుప్పం నియోజకవర్గంలో నిర్బంధం ఎదుర్కొంటూనే వర్ధంతి నిర్వహించి వైఎస్‌పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు.

పలమనేరు: స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పట్టణ కన్వీనర్ జాఫర్, మాజీ కన్వీనర్ మండీ సుధా, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అలాగే నక్కపల్లె, తావడపల్లె, పెంగరగుంట, మండిపేట కోటూరు, టి.వడ్డూరులో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ బాలాజీనాయుడు, సర్పంచ్ మునస్వామి, గణేష్‌యాదవ్, అమరనాథ రెడ్డి, గోవిందస్వామి, యాదమరి రమేష్, ఆది, వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఏసు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి మండల కన్వీనర్ బాగారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సేవలను కీర్తించారు. అలాగే అప్పినపల్లెలో కూడా వర్ధంతి నిర్వహించారు. మండలంలో పలు చోట్ల జరిగిన కార్యక్రమాలలో వైస్ ఎంపీపీ జీడీ బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ శంకరప్ప, సర్పంచులు జాఫర్, సుజాత, భాస్కర్, ఎంపీటీసీ గురుమూర్తి, పార్టీ నాయకులు రాజారెడ్డి, ఎర్రబల్లి శ్రీనివాసులు, పృథ్వీ, సన్నప్పరెడ్డి, శ్రీరాములు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎంపీపీ వెంకటరమణ, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, గిరిరాజారెడ్డి, శ్రీరాములు రెడ్డి, రాధాకృష్ణ, చెంగారెడ్డి, వినోద్‌రెడ్డి, ఆనంద, సిద్ధప్ప, రఘునాథరెడ్డి, రెడ్డిప్రసాద్, మంజు, సుధాకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, జెడ్పీటీసీ ఆర్.కేశవులు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం చేసి మాట్లాడారు. వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప జయకుమార్, మండల కన్వీనర్ కార్తిక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు వెంకటేష్, రాజప్ప, రమణారెడ్డి, బాలక్రిష్ణగౌడు, రవిచంద్ర, ఎంపీటీసీలు నాగరాజు, వినాయకం, అభినవ్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వీ.కోటలో..

వీ.కోట: ప్రజల గుండెల్లో కొలువైన ఏకైక నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి అని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ప్రస్తుతించారు. స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీలు లక్ష్మన్ రెడ్డి ,తమీమ్‌ఖాన్, సింగిల్‌విండో చైర్మన్ గోపిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ గౌస్,నాయకులు బాలాజీ, శుభాష్, కిషోర్, అమరనాథ్, పూలనాగ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు నియోజకవర్గం

పుంగనూరు: పుంగనూరులో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప, రాష్ట్ర జానపదకళల సంస్థ మాజీ చైర్మన్ నాగభూషణం, ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్ షరీఫ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, ఏఎంసీ మాజీ చైర్మన్ అమరనాథరెడ్డి, బోయకొండ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, నాయకులు అమ్ము, కిజర్‌ఖాన్, నటరాజ, జయరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాజేష్, సురేష్, నూర్, అయాజ్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక బస్టాండుతోపాటు మండలంలోని పెద్దకొండామర్రి, లద్దిగం, కొలింపల్లె క్రాసులోని వైఎస్సార్ కాంస్య విగ్రహాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన పాలనలో అమలు చేసినన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని స్మరించారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదర్‌రాజు, ఎంపీపీ రామమూర్తి, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి నాయకులు కృష్ణారెడ్డి, లక్ష్మీనర్సయ్య, నాగభూషణరెడ్డి, పద్మనాభరెడ్డి, రమేష్, కళ్యాణ్‌భరత్, పవన్, హరీష్, చెంగారెడ్డి, శంకరప్ప, సోని, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: సదుంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి వైఎస్సార్ సీపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆయన సేవలను ప్రస్తుతించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి, బాబు రెడ్డి, తిమ్మారెడ్డి, సర్పంచులు ఉషారాణి, మురళీ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణ, కో–ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, భాస్కర్‌రెడ్డి, పుట్రాజు, చిన్న రమణ, సయ్యద్ బాషా, గిరిధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వాసు, ఇందాద్, గణేష్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధంలోనూ నిర్విఘ్నంగా..

కుప్పం/శాంతిపురం/గుడుపల్లె/రామకుప్పం: కుప్పం నియోజకవర్గంలో వైఎస్సార్ వర్ధంతి నిర్బంధంలోనూ నిర్విఘ్నంగా నిర్వహించారు. రాజకీయ కక్ష సాధింపులు కొనసాగిస్తున్నా, 30 పోలీస్ యాక్టును అడ్డం పెట్టుకుని అధికార పక్షం పోలీసులతో ఆంక్షలు విధించినా నియో జకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాల్లోనూ వైఎస్సార్ సీపీ నాయకులు ఆంక్షలు అధిగమించి వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్‌పై తమ మమకారాన్ని, ప్రేమాభిమానాలను చాటిచెప్పారు. కుప్పం ఆర్టీసీ బస్టాండు వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ కౌన్సిలర్లు మోహన్‌రాం, గణపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. గుడుపల్లె మండలం పాగురుపల్లె క్రాస్‌లో వైఎస్ఆర్ స్మారక స్థూపం వద్ద జెడ్పీటీసీ కృష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి, పలువురు నాయకులు ఘన నివాళులు అర్పించారు.

శాంతిపురం: శాంతిపురంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పార్టీ మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, మాజీ వైస్ చైర్మన్ చక్రపాణిరెడ్డి, కోదండరెడ్డి, స్టేట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చంగప్ప, రెస్కో మాజీ చైర్మన్, వైస్ ఎంపీపీ పట్టాభి, సర్పంచులు పూలకుంట భాస్కర్, చిన్నప్ప, మంజునాథ్, గోవింద్, నాయకులు శీనారెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. రాళ్లబూదుగూరులో మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు నిసార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద వైఎస్ఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళి అర్పించారు.


గుడుపల్లె: పాగురుపల్లె క్రాస్‌లో..

రామకుప్పం: పార్టీ మండల కన్వీనర్ కన్వీనర్ బాబురెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు సభ్యుడు నితిన్‌రెడ్డి, పార్టీ కో–కన్వీనర్ చంద్రారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బర్కతుల్లా, ఎంపీటీసీ చలపతి, సర్పంచులు రాజగోపాల్, సికిందర్, సుబ్రమణ్యం, ఆనంద్, నాయకులు తన్వీద్, నారామణస్వామి, యశ్వంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





పలమనేరు: తావడపల్లెలో వైఎస్సార్ అభిమాని ఏసు ఆధ్వర్యంలో.., నక్కపల్లెలో..





గంగవరం : పార్టీ కార్యాలయంలో.., పెద్దపంజాణి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బాగారెడ్డి, పార్టీ నాయకులు



పలమనేరు: మార్కెట్ కమిటీ వద్ద..







శాంతిపురం: నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, చౌడేపల్లె: వైఎస్సార్ కాంస్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, సదుం: నివాళులు అర్పిస్తున్న నాయకులు

పలమనేరు ఐడీ పార్టీకి ఎస్పీ ప్రశంస







ఎస్పీ నుంచి ప్రశంసాపత్రాలను అందుకుంటున్న స్థానిక ఐడీ పార్టీ పోలీసులు

పలమనేరు: పట్టణానికి చెందిన ఐడీ పార్టీ పోలీసులకు ఎస్పీ మణికంఠ చందోలు సోమవారం ప్రశంసాపత్రాలతో అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరచినందుకు వీరికి మెడల్స్ అందజేశారు. స్థానిక పోలీసులు చిన్ని, అల్లాఉద్దీన్, ప్రకాష్, శ్రీనివాసులు, మనోహర్ రెండేళ్లుగా పలు క్రిమినల్ కేసుల ఛేదనలో కృషి చేశారు. నిందితులను పట్టుకున్నారు. దీనికిగాను వారిని అభినందించినట్టు తెలిసింది.

భూ ఆక్రమణపై నిరసన


తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తిరుమలప్ప కుటుంబీకులు

బైరెడ్డిపల్లె: కోర్టు తీర్పు ఇచ్చినా తమ భూమిని ఆక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్నారని బాధిత కుటుంబాలు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశాయి. బాధితుల కథనం.. మండలంలోని కమ్మనపల్లెకు దళిత కుటుంబానికి చెందిన తిరుమలప్పకు గ్రామ లెక్కదాఖలా సర్వే నంబర్ 333/4లో 53 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిలోనే ఇల్లు కట్టుకుని భార్య, ముగ్గురు పిల్లలను పోషించేవాడు. వ్యవసాయం గిట్టుబాటు కాక మండలంలోని గౌనితిమ్మేపల్లెకు వలస వెళ్లాడు. ఈ నేపథ్యంలో కమ్మనపల్లెకు చెందిన ఓ వ్యక్తి రెవెన్యూ రికార్డుల్లో తారుమారు చేసి అతని పేరిట మార్చుకున్నాడు. ఇది తెలుసుకున్న తిరుమలప్ప కుమారుడు ఆర్డీఓ కోర్టును ఆశ్రయించడంతో తిరుమలప్పకు మూడేళ్ల క్రితం అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చింది. అయిననూ ఆక్రమణదారుడు దౌర్జన్యం చేస్తున్నాడని, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు మునిరత్నం, మణి, బాధిత కుటుంబీకులు పాల్గొన్నారు.

నేటి నుంచి పోలీస్ యాక్ట్ అమలు

– పలమనేరు డీఎస్పీ ప్రభాకర్



పలమనేరు: పలమనేరు పోలీస్ సబ్ డివిజన్‌లో మంగళవారం నుంచి నెలాఖరు వరకు 30 పోలీస్‌యాక్టు అమలు చేస్తున్నట్టు పలమనేరు డీఎస్పీ డేగల ప్రభాకర్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వినాయకచవితి సందర్భంగా నిర్వాహకులు సింగిల్‌విండో విధానం ద్వారా గానీ ప్రత్యక్షంగా పోలీసుల నుంచి అనుమతులు పొందాలన్నారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్నా పోలీసుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ప్రాంతంలో కొందరు జల్లికట్టు, మైలేర్లు నిర్వహిస్తున్నారని, వీరిపై క్రిమినల్ కేసులు తప్పవన్నారు. ఇసుక అక్రమరవాణా చేసి ఇప్పటికే డంపింగ్ చేసుకున్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో జరిగే లోక్ అదాలత్‌లోఎక్కువ కేసులను రాజీ చేయాలని సీఐ, ఎస్‌లు ఆదేశించామని తెలిపారు.

ఆలయంలో చోరీ


బీరువాలో నగదును తీసుకెళ్లిన దొంగలు

రామకుప్పం: మండలంలోని గుట్టూరు తండా భవాని మారెమ్మ గుడిలో చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. గుడికి నిర్మించిన గేటు, గర్భగుడి ఇనుప గేటును శుక్రవారం రాత్రి ధ్వంసం చేసి దొంగతనం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గుడిలో అమ్మవారికి సంబంధించిన బంగారు సుమారు రూ.72 వేలు, హుండీలోని నగదు రూ.30 వేలు చోరీ జరిగినట్లు పేర్కొన్నారు. ఉదయం పూజ చేయడానికి వెళ్లిన పూజారి రాజేష్ నాయక్ ధ్వంసమైన గుడి గేటును గమనించి స్థానికులకు సమాచారం అందించారు. అనంతరం ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.

క్వారీ పనులు ఆపాలని ఆందోళన


క్వారీ పనులు ఆపాలని ఆందోళన చేస్తున్న గడ్డూరు గ్రామస్తులు

బైరెడ్డిపల్లె: తమ గ్రామానికి కూతవేటు దూరంలోనే చేస్తున్న క్వారీ పేలుళ్ల వల్ల రాళ్లు తమ ఇళ్ల మీద పడుతున్నాయని, ఈ పనులను నిలుపుదల చేయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గడ్డూరు గ్రామస్తులు ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ 2019లో గ్రామానికి ఆనుకుని క్వారీ పనులు చేస్తుండడంతో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి నిలుపుదల చేసినట్లు చెప్పారు. అయితే మళ్లీ వారం రోజులుగా క్వారీలో భీకర శబ్దాలతో చేస్తున్న పేలుళ్ల ధాటికి కంటికి కునుకుకూడా కరువతోందని నిరసన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి క్వారీ పనులను నిలుపుదల చేయాలని కోరారు.

పలమనేరులో బోయకొండ దుకాణ బాధితులు..


ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న బోయకొండ దుకాణాల బాధితులు

పలమనేరు: గతంలో బోయకొండ అభివృద్ధి పనులకు సంబంధించి రోడ్డు విస్తరణలో దుకాణాలు, ఇళ్లు కోల్పోయిన తమకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద బాధితులు ఆందోళన చేశారు. వీరికి సంఘీభావంగా స్థానిక సీపీఎం నాయకులు ఓబుల్‌రాజు పాల్గొని మాట్లాడారు. బోయకొండలో దుకాణాలు పెట్టుకుని జీవిస్తున్న పలు కుటుంబాలకు ఇప్పటికీ న్యాయం చేయలేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వారికి దుకాణాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ మనోజ్‌రెడ్డికి తమ గోడు నివేదించారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన


గ్రామస్తులకు కంటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కుప్పం రూరల్: కుప్పం మండలం నూలుకుంట ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 530 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు ఎన్.కొత్తపల్లె వైద్యాధికారి డాక్టర్ సుభాష్‌రాజా చెప్పారు. జాతీయ నేత్రదాన వారోత్సవాల్లో భాగంగా ఈ శిబిరం ఏర్పాటు చేశారు. నూలుకుంట, ఎన్.కొత్తపల్లె పంచాయతీలకు చెందిన రోగులు శిబిరంలో వైద్య పరీక్షలకు హాజరయ్యారు. వారిని పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే శస్త్రచికిత్సకు ఎంపిక చేసిన వారిని కుప్పం ఏరియా ఆస్పత్రికి సిఫార్సు చేశారు. అనంతరం కంటి రోగాలు, చికిత్స, నేత్రదానం, కళ్ల సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు సుధారాణి, యశ్వంత్, వైద్య సిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.